పల్లె యువతకు ప్రోత్సాహం

- గ్రామాలకు కేసీఆర్ క్రీడా కిట్లు పంపిణీ
- ఇక వినియోగంలోకి క్రీడా ప్రాంగణాలు

చుంచుపల్లి: పల్లె ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్స హించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామగ్రా మాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. గొప్ప లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసినా సరైన క్రీడా పరికరాలు లేక మొన్నటి వరకు ఆదరణకు నోచు కోలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టడంతో గ్రామీణ ప్రాం త క్రీడాకారులకు మరింత ప్రయోజనం చేకూరనుం ది. చుంచుపల్లి మండలంలో 18 గ్రామ పంచాయ తీలున్నాయి. గతేడాది ప్రభుత్వ స్థలాల్లో ఒక్కో ఎకరం విస్తీర్ణంలో క్రీడా ప్రాంగణాలను రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. తాజాగా ఆ ప్రాంగణాలకు క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పరికరాలు సమకూర్చున్నారు. జిల్లా యువజన క్రీడాశాఖ పర్య వేక్షణతో వాటిని మొదట మండలాలకు అప్పగిం చారు. అక్కడి నుంచి వీటిని రెండు రోజులుగా గ్రామాల వారీగా ఎంపీడీఓలు పంపిణీ చేస్తున్నారు. క్రీడా కిట్లు పంపిణీతో ప్రాంగణాలు ఇక నుంచి వినియోగంలోకి రానున్నాయి. అయితే ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఊరికి తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినట్లు అధికారు లు చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి భిన్నం గా ఉంది. కొన్నిచోట్ల వీటి ఏర్పాటు లోపభూయి ష్టంగా ఉంది. చాలాచోట్ల అధికారులు కేవలం బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకు న్నారు. గ్రామాలకు దూరంగా ప్రాంగణాలు ఏర్పా టుతో యువకులు వాటిపై ఆసక్తి చూపడం లేదు. ఇప్పటి వరకు అక్కడ ఆటలు ఆడిన దాఖలాలు లేవు. మైదానంలో విద్యుత్ దీపాలు, నీటి వసతులు లేకపోవడంతో వాటిని వినియోగించేవారు లేక పిచ్చి మొక్కలు పెరిగి కళావిహీనంగా ఉన్నాయి.


గ్రామపంచాయతీలకు క్రీడా కిట్లను అందజేస్తున్న అధికారులు

వీటి నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలకు ఉన్నప్పటికీ ఎక్కడా పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు చొరవ తీసుకుని తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు వసతులు కల్పిస్తే యువకులకు ప్రయోజనకరంగా మారనున్నాయి. దీంతో పల్లె ప్రాంతాలకు చెందిన యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

కేసీఆర్ కిట్‌లో పరికరాలు...

ఒక్కో క్రీడా ప్రాంగణానికి రెండు కిట్లను సరఫరా చేశారు. ఇందులో మొత్తం 23 రకాల ఆట వస్తువు లు ఉన్నాయి. క్రికెట్– కశ్మీర్ విల్లో నం.5 బ్యాట్ 1, ఫుల్ సైజ్ కశ్మీర్ బ్యాట్ 1, బ్యాటింగ్ గ్లౌజులు 2 జతలు, వికెట్ కీపింగ్ గ్లౌజులు 1 జత, బ్యాటింగ్ లెగ్ ప్యాడ్లు 2 జతలు, వికెట్ కీపింగ్ లెగ్ గార్డు ఒక జత, వికెట్లు రెండు జతలు, క్రికెట్ బంతులు ఆరు, క్రికెట్ ఆర్మ్ గార్డులు 2, క్రికెట్ తిగ్ ప్యాడ్లు నాలుగు, క్రికెట్ కిట్ బ్యాగు ఒకటి.

వాలీబాల్: సింథటిక్ వాలీబాల్‌లు నాలుగు, నెట్లు 2, సైకిల్ పంపు ఒకటి. డంబెల్స్ (2.5 కిలోలు, 5 కిలోలు, 7.5 కిలోలు) మూడు సెట్లు, మెసరింగ్ టేపు ఒకటి. డిస్కస్ త్రో 1, 2 కిలోలు, టెన్నీకాయిట్ రింగ్స్ ఆరు, స్కిప్పింగ్ తాళ్లు నాలుగు, విజిల్స్ మూడు, స్టాప్‌వాచ్ ఒకటి, కిట్ బ్యాగు ఒకటి, క్రీడా కారులకు 75 టీషర్టులు ఉన్నాయి. క్రీడా ప్రాంగ ణాలకు పరికరాలు రావడంతో గ్రామీణ క్రీడా కారు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కిట్లు పంపిణీ చేశాం



గ్రామ పంచాయతీల పరిధిలో గతేడాది నుంచి ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాలకు ప్రభుత్వం ఇపపుడు కేసీఆర్ కిట్లు మంజూరు చేసింది. జిల్లా అధికారులు వాటిని మొదట మండలాలకు పంపిణీ చేయగా పూర్తిస్థా యిలో తనిఖీ చేసి తాజాగా గ్రామాలకు అందజేశాం . గ్రామాల్లో యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దేం దుకు ఇవి ఉపయోగపడతాయి.

– మందా మంగమ్మ, ఎంపీడీఓ, చుంచుపల్లి

‘ఉపాహారం’.. ఆహా ఏమి రుచి !


విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ డీవీ

ఇల్లెందు: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం ఆయా పాఠశాలల్లో అల్పాహారం అందిం చేందుకు ‘ఉపాహారం’పథకం ప్రవేశపెట్టింది. ఇం దులో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని స్టేషన్ బస్తీ ఉర్దూ మీడియం స్కూల్‌లో ఆ కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే హరిప్రియ ప్రారంభించారు. మొదటి రోజు విద్యార్థులకు ఉప్మా, పల్లీ చట్నీ, అర టిపండు అందించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం తీసుకుని చాలా రుచిగా ఉం దని కితాబిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వర లో పట్టణం, మండలంలోని అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించటం కోసం సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, ప్రతి విద్యార్థులందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వారంలో ఆరు రోజులు రోజుకో రకమైన అల్పాహారం అందించేలా మెనూ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుషావలీ, సీడీపీఓ లక్ష్మీప్రసన్న, ఇన్‌చార్జ్ ఎంఈఓ స్వామి, హెచ్‌ఎం సయ్యద్ అతియా ముంతాజ్, కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, కటకం పద్మావతి, బస్తీ పెద్దలు నారాయణ, ఈశ్వర్, వీర్ల శ్రీను, తోహేర్, ఖాజా, జాఫర్ తదిత రులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు

ఇల్లెందురూరల్: సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు నేడు ప్రతి పల్లెలోనూ కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మండలంలోని బొజ్జాయిగూడెం, సుభాష్‌నగర్, బాలాజీనగర్ గ్రామపంచాయతీల లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పూర్తయిన నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డారు. సర్పంచ్‌లు వల్లాల మంగమ్మ, పాయం స్వాతి, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, ఎం పీటీసీలు మెట్టెల శిరోమణి, శీలం ఉమ, పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ, ఎంపీడీవో బాలరాజు, ఎంపీఓ చిరంజీవి, ఏఈ రాజు పాల్గొన్నారు.

నేచర్ పార్క్ ప్రారంభం..

మండలంలోని సుభాష్‌నగర్, బాలాజీనగర్, సుదిమళ్ల గ్రామపంచాయతీల పరిధిలో నిర్మించిన నేచర్ పార్క్‌ను శుక్రవారం ఎమ్మెల్యే హరిప్రియ ప్రారంభించారు. అటవీశాఖ సీసీఎఫ్ భీమా నాయక్, డీఎఫ్ఓ కిష్టగౌడ్, ఎఫ్‌డీఓ కర్నావత్ వెం కన్న, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక వాహనంలో పార్క్‌లో కలియతిరిగి తిలకించారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలి


చికిత్స వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిరీష

సాక్షి ఎఫెక్ట్..

జూలూరుపాడు: జ్వరాల తీవ్రత అధికంగా ఉన్న గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(డీ ఎంహెచ్‌ఓ) డాక్టర్ శిరీష్ అన్నారు. గురువారం సాక్షి దినపత్రికలో విష జ్వరాల విజృంభణ అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిరీష శుక్రవారం ఆకస్మికంగా పీహెచ్‌సీని సందర్శించారు. ఓపీ రిజిస్ట ర్, రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు, డెలివరీలు, డ్రగ్స్ స్టాక్, ల్యాబ్ టెస్టింగ్ సర్వీసెస్, రోగులకు అందిస్తున్న చికిత్స వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న జ్వరబాధితులను పరామర్శించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వైరల్ ఫీవర్స్ ఉన్నాయని చెప్పారు. జూలూరుపాడు మం డలంలో ప్రస్తుతం తగ్గు ముఖం పడుతున్నాయ న్నారు. జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి, జ్వర బాధితులకు అక్కడే చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశిం చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాతా శిశు సేవల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య, జిల్లా మలే రియా అధికారి (డీఎంఓ) డాక్టర్ స్పందన, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ కుమార్, డాక్టర్ తేజశ్విని పాల్గొన్నారు.

ప్రజల అండదండలతోనే అభివృద్ధి

చుంచుపల్లి: ప్రజల అండదండలతోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో చుంచుపల్లిలోని పెనుబల్లి గ్రామం వద్ద నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పను లకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ... పెనుబల్లి ప్రజలకు ఇచ్చిన వాగ్దా నాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.


చుంచుపల్లి: హైలెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..

పాల్వంచ: పాత పాల్వంచ చింతలచెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రూ.10కోట్ల వ్యయంతో చింతలచెరువు మినీ ట్యాం క్ బండ్ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వనమా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బతుకమ్మ చీరల పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నీటిపా రుదల శాఖ ఈఈ అర్జున్, డీఈ రాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వనమా రాఘవేంద ర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముర్రేడు వాగుపై వాల్ నిర్మాణ పనులకు..

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని ముర్రేడు వాగుపై రూ.35 కోట్లతో నిర్మించనున్న గ్యాబియన్ వాల్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శుక్రవారం శుంకస్థాపన చేశారు. మాట్లాడుతూ.. ముర్రేడు వాగు ఎడమ వైపున ఉన్న సంజయ్‌నగర్, ప్రశాంతినగర్ ప్రాంతాలలో ఉం టున్న ప్రజలు ఇబ్బందవులు పడుతున్నారని వారి సమస్యకు పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం జిల్లా కోర్టులో న్యాయవాదులకు శనివారం ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా జడ్జి పాటిల్ వసంత్ ఉచిత కంటి పరీక్షలను ప్రారంభిస్తా రని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

పట్టణంలో ముస్లింల ర్యాలీ


మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెంరూరల్: మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు (మిలాద్ ఉన్ నబీ) సందర్భంగా ముస్లింలు శుక్రవారం కొత్తగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. మాట్లాడుతూ... హిందూ ముస్లిం భాయి భాయి అన్నారు. దేశ ప్రజలందరూ ప్రవక్త బోధనలు అనుసరించాలన్నారు. అనంతరం ముస్లింలు ఎడవల్లి కృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో మహ్మద్ అక్బర్, మహ్మద్ ఫక్రు ద్దీన్, ఖాదర్, ఫైజుద్దిన్, జక్కుల శ్రీనివాస్, పాంచాల నాగభూషణం, సాంబయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

బకాయిలు విడుదల చేయాలని నిరసన



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పాల్వంచ: మధ్యాహ్న భోజన కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెన పల్లి విజయలక్ష్మి, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి వేత నాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెం టర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యా ర్థులకు వంటా వార్పు చేసి వడ్డిస్తున్న కార్మికు లకు శ్రమకు దగ్గ వేతనం రావడం లేదన్నారు. గుడ్లు, ఆకుకూరల, పప్పు, నూనెల బిల్లులను ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో మహి ళా కార్మికులు అప్పుల పాలవుతున్నారని వాపోయారు. అంగన్‌వాడీ, ఆశా, ఇతర కాం ట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వి.ప ద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, ఎండి.పాషా, భూలక్ష్మి, ప్రభావతి, మంగ, శ్రీదేవి, లక్ష్మి, రాధ, ఆకుల పద్మ, కాంత, అరుణ, సుభద్ర, బుజ్జమ్మ, వహీద, కొమరమ్మ, సరళ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు ఇచ్చి బదిలీలు చేపట్టాలి


మాట్లాడుతున్న టీపీటీఎఫ్ నయాకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఎస్‌జీటీ ఉపాధ్యాయు లకు పదోన్నతితో కూడిన బదిలీలు చేపట్టాలని, గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయా లని, కనీసం 15 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో పదోన్నతులు, బదిలీలు చేపట్టక కోర్టు కేసుల పేరుతో సమస్యను పొడిగించేందుకు చూస్తోందని విమర్శించారు. హైస్థాయిలో ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వకుండా కేవలం బదిలీలు మాత్రమే చేపట్టడాన్ని టీపీటీఎఫ్ తీవ్రం గా వ్యతిరేకిస్తుందన్నారు. ఈప్రక్రియ వల్ల దాదాపు గా 30 సంవత్సరాలుగా సర్వీసులో ఉన్నా ఒక్క ప్రమోషన్ కూడా తీసుకోకుండా రిటైర్‌మెంట్ అయ్యే పరిస్థితులు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్, ఉపాధ్యాయదర్శిని సంపాద కులు ఎం.రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, టి.సత్తిబాబు, వి.సరియా, జిల్లా కార్య దర్శి బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మనుగడను కాపాడండి

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని జేవీఆర్ ఓసీలో ప్రైవేట్ లోడర్లను నిలిపి వేయాలని ఏరియా జీఎంకు కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓసీలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుంచి క్రషర్ వరకు బొగ్గు రవాణాను కొత్తగా ప్రైవేట్ లోడర్లతో నడుపుటను నిలిపి వేయాలని కోరారు. కార్మికుల మనుగడకు ముప్పు వాటిల్లే ఈ పద్ధతికి స్వస్తి పలకాలని లేదం టే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో హెచ్‌ఎంఎస్ కార్యదర్శి ఆసిఫ్, సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, ఐఎన్‌టీ యూసీ బ్రాంచి కార్యదర్శి ఆల్‌బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిరసన, మానవహారం

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చాలని 12 రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తు న్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ర్యాలీలు నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం మానవ హారం నిర్మించారు. వీరికి సీఐటీయూ, పీఓడబ్ల్యూ, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) పార్టీల నాయకు లు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు


టేకులపల్లిలో సంఘీభావం తెలుపుతున్న సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ నాయకులు


జూలూరుపాడులో రహదారిపై ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే..


ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లెందు: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయం అని కాంగ్రెస్ జిల్లా ఎస్టీ సెల్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.రవి అన్నారు. శుక్రవారం ఇల్లెందులో కాంగ్రెస్ ఎస్టీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రవి మాట్లాడుతూ.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే, టీపీసీసీ చీఫ్ రేంవత్‌రెడ్డి, సీఎల్పీ లీడర్ భట్టి విక్ర మార్క ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలు గ్రామ గ్రామాన ఇంటింటికి గడప గడపకు కాంగ్రెస్‌ను తీసుకుని వెళ్లి విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సామ్రాట్, డి.కృష్ణ, గోపాల్, తిరుమల్, అన్నం సత్యనారాయణ, లిం గంపల్లి శ్రీనివాస్, ఆనంద్, నాగరాజు, ఈశ్వర్‌గౌడ్, లింగాల జగన్నాథం, ఎండీ ఇబ్రహీం, రవి వర్మ, గొడుగు వేణు, కమల, వెంకటనారాయణ, చెం చమ్మ, అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు


మిర్చి తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

టేకులపల్లి: కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త లక్ష్మీనారాయణమ్మ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం మండలంలో పర్య టించారు. ఈ మేరకు ఎ కాలసీతండాలో మిర్చి, పత్తి, వరి పంటలను పరిశీలించారు. పంటలకు ఆశించిన తెగుళ్లు, రోగాలను గుర్తించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతులు మిర్చితోట నాటక ముందే చుట్టూ జొన్న, మొక్క జొన్న పంటలు వేసుకోవడం వల్ల రసం పీల్చే పురుగు, తెల్లదోమ పక్క చేను నుంచి రాకుండా నివారించవచ్చునని సూచించారు. జెమినీ వైరస్ ముఖ్యంగా తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుం దని, వైరస్‌కు మందు లేదు కాబట్టి తెల్లదోమ, తామర పురుగులను నివారించుకోవడానికి పంట నాటిన 20 రోజులకు పసుపు, నీలం రంగు జిగురు అట్టాలు ఎకరాకు 50 చొప్పున అమర్చాలని తెలిపారు. తొలి దశలోనే వేపనూనె 1500 పీపీఎం, తరువాత 10వేల పీపీఎం ఎకరానికి లీటరు చొప్పున పిచికారీ చేయాలని పేర్కొన్నారు. గుబ్బ రోగానికి పిప్రోనిల్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి లేదా డైపెంథ్యూరాన్ (పెగాసిస్) 1.5 గ్రాములు లీటరు నీటికి, స్పైనటోరమ్ 1 మిల్లీ లీటరు లీటరు నీటికి స్పైనోసాడ్ 75 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారీ చేయాలని చెప్పారు. వరిలో ఆకు చుట్టు పురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం నుంచి శ్రీనివాస్, శివ, టేకులపల్లి ఏఓ నీరుడు అన్నపూర్ణ, ఏఈఓ విశాల, రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఇల్లెందు స్టేషన్ బస్తీలో మున్సిపల్ చైర్మన్ దమ్మాల పాటి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మీనగర్ రేషన్ షాపులో సర్పంచ్ పూనెం కవిత, సింగరేణి కొత్తగూ డెం రామవరం విజయలక్ష్మీనగర్ పదో వార్డులో కౌన్సిలర్ మునిగడప పద్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలం గాణకు అతిపెద్ద పండుగైన బతుకమ్మను అన్ని వర్గాల ప్రజలు సంబురంగా జరుపుకోవాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: స్టేషన్ బస్తీలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ డీవీ


ఇల్లెందురూరల్: విజయలక్ష్మీనగర్‌లో చీరలు అందజేస్తున్న కవిత


సింగరేణి(కొత్తగూడెం): పదో వార్డులో... కౌన్సిలర్ పద్మ

క్లుప్తంగా

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ


సత్యనారాయణకు నియామకపత్రం అందజేస్తున్న సంఘం బాధ్యులు

ఇల్లెందు: బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షు డిగా ఇల్లెందుకు చెందిన గోచికొండ సత్య నారాయణను నియమించారు. ఈ మేరకు సం ఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇల్లెందులో సమా వేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఏ.ప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్ యాదవ్, కె.సమ్మయ్య సత్యనారాయణకు నియామకప త్రం అందజేశారు. త్వరలో పట్టణ కమిటీ విస్తర ణ చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి


మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి గుర్తింపు సం ఘం ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం నిర్వహిం చాలని, గుర్తింపు సంఘం ఎన్నికలంటే.. అధికార బీఆర్ఎస్ సర్కార్ సంఘం టీబీజీకే ఎస్‌కు భయం ఎందుకని, కార్మికులకు సేవ చేయాలంనే ఉద్దేశ్యం ఉంటే వెంటనే ఎన్నికల్లో పాల్గొనాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ఏరియా కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు అన్నారు. శుక్ర వారం శేషగిరిభవన్‌లో యూనియన్ సమావే శంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కార్మికుల హామీలు అమలు చేయకపోవటం, గుర్తింపు సంఘం పైరవీలకే పరిమితం కావ టంతో ఓటమి భయం పట్టుకుందని విమర్శిం చారు. కార్యక్రమంలో జీ.వీరస్వామి, జె.గ ట్టయ్య, ఎస్‌కే ఉమాయిన్, రాంచందర్, రాజే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన


పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

చుంచుపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెనగ డప పరిధిలోని మూలుగుగూడెం గ్రామంలో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిం చారు. ఈ క్యాంపుకు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన 50 మంది హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ గీతా మాధురి మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఆయుర్వేవ వైద్యంపై అవ గాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, ఫార్మసిస్ట్ శ్రీహరి, సిబ్బంది విజయ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న అధికారులు

చుంచుపల్లి: డ్రైడే ఫ్రైడే సందర్భంగా నిర్వహి స్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను శుక్రవారం ఎంపీడీఓ మంగమ్మ, ఎంపీఓ సత్యనారాయణ పరిశీలించారు. మండలంలోని రామాంజనేయ కాలనీ, విద్యానగర్, గౌతంపూర్ గ్రామ పం చాయతీలను పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దోమల నివారణ కోసం ప్రతిరోజూ ఫాగింగ్ చేపట్టాలని, అలాగే నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

టేకులపల్లి: ఇల్లెందు నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరని నియోజకవర్గ నేత బోడ పూన్యా నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేం ద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, సం క్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతాయని నమ్మి ఇటీవల పార్టీలో చేరినట్లు చెప్పారు. ప్రజా సేవ చేద్దామనే ఉద్దేశ్యంతోనే పార్టీలోకి వచ్చానని, ఇల్లెందు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నా నన్నారు. తనను కొంతమంది అణచివేయా లని చూస్తున్నారని, నేను ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లు, పోస్టర్లు చింపివేస్తున్నారని ఇది అనాగరిక చర్య అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కావొద్దని కోరారు. సమావేశంలో ధరావత్ ధ్రావ్‌సింగ్, చిక్కా వెంకటేశ్వర్లు, బానోతు గణే ష్, బాదావత్ సురేష్ పాల్గొన్నారు.